## యస్వీయూలో బిటెక్ ( స్వీడన్ ) ప్రవేశాలకు ఆహ్వానం

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ( స్వీడన్) కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ & ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ప్రోగ్రాం చదవడానికి దరఖాస్తు చేసుకోవచ్చని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే గతంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం – స్వీడన్‌లోని ' బ్లెకింగె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' తో జరిగిన పరస్పర అంగీకార ఒప్పందం ప్రకారం యస్వీయూ బిటెక్ 4 సంవత్సరాల ప్రోగ్రాం నిర్వహించబడుతుంది. అయితే ఈ ప్రోగ్రాం మూడు సంవత్సరాలు యస్వీయూలో, ఒక సంవత్సరం స్వీడన్‌లోని బ్లెకింగె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సాగుతుంది.

2026-27 విద్యాసంవత్సరానికి ఈ ప్రోగ్రాంలో చేరదలచిన విద్యార్థులు ఈ ఆగస్టు నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. యస్వీయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్ల విభాగం ద్వారా ఈ ప్రోగ్రాంలో చేరవచ్చని రిజిస్ట్రార్ తెలియజేశారు. మరిన్ని వివరాలకు www.svudoa.in/doa వెబ్సైట్‌ను సంప్రదించాలని విశ్వవిద్యాలయం తెలియజేస్తుంది.

ఇట్లు

రిజిస్ట్రార్ యస్వీయూ

REGISTRAR
S.V. UNIVERSITY
TIRUPATI.